# ★ పెళ్ళి పంచ్ఛాటు ★

(23 వ పేజీ తరువాయి)

"అనుమానం లేదండి. ఈ పిల్ల శరీరతత్వం అలాంటిది. దానిని ఇంకా ఏళ్ళు బాలికా అంటగానీ. పద్మాసనంలో పడ మూడో ఏళ్ళు టాయి."

ఇంకో నయం. అరో ఏడో ఏళ్ళు టాయి అనలేదు. వీడి మొహాన్ని చూస్తే అంతా యిల్లాగే వుంటుందని కాబోలు!

"ఆమె కడుపులో ఒక రకం అగ్ని—దాన్ని జఠరాగ్ని అంటారు—అది విజృంభించి దవానలంలా దహించి వేస్తోంది. ఆ మంటనే ఈ విపరీత ఆకలను కుంటోంది. తిన్నకొద్దీ కడుపు మండటమే యిందులో విశేషం. ఇంకో తెలపోతే అగ్నిగాన్ని నివారించటం కష్టం! ఆ తర్వాత మనకు దక్కదనుకోండి!"

అమ్మశోకాలు ప్రారంభించింది. నాన్నగారికి అప్పటికే మతిపోయి వుంది. "సుప్పనాగుమూసుకో ఒసే. నీ ఏడుపాకటి మన్నా!" అని నానాతిట్లూ తిట్టి ఆ వైద్యుడిగారి వెంట బడ్డారు. తులం వలభైరూపాయలని చెప్పి అజీర్ణ మూపిక మార్గాలను చేసి మందు అంటగట్టాడాయన!

ఈలోగా అమ్మ వాకబు చేసి, మరో లాంటిని ఆపించి అందులోంచి ఒక యింగ్లీషు డాక్టర్ని రప్పించింది. ఆయన 'స్టెతస్కోపు'తో అటూయిటూ ఆడించి, థర్మామీటరు పెట్టి, చివరికి,

"ఈ వ్యాధిని 'ఎరోటో మేనియా' అంటారు. శరీరంలోని ఉష్ణానికి శీతలానికీ సంఘర్షణ జరుగుతోంది!" అన్నారు.

"—కాని జ్వరం లేదండి!" అమ్మ.

"పిచ్చిలేదు. అంతమాత్రంలో జ్వరం లేదంటే ఎలా? కడుపులో కావలసినంత జ్వరం వుంది. ఉన్న తిండి ఏమిటంటే ఆ జ్వరమంతా ఎముకలికి పట్టి జీర్ణించిపోయింది. అందుకే కనిపించదు దీనికి యింగ్లీషులో పేరుంది. తెనుగు మందులు వాడితే ప్రయోజనం లేదు. ముందు ఆకలి చావటానికి మందిస్తాను. ఆ తర్వాత అన్నం కూడా అడగదు" అన్నారాయన.

"నేను చెప్పలేదూ వెధవ తెనుగు మందులు!" అమ్మ నాన్నగారిని ధడాయిడా శాపనార్థాలు పెట్టింది ఏదో యింజెక్షనిచ్చి, నాలుగు డొమ్ములరంగు నీళ్ళు పోసి ఆయన జారుకున్నాడు.

నాన్నగారు తెచ్చిన మందు గోదావరిలో పారెయ్యమని అమ్మ సలహా యిచ్చింది. వెధవ యింగ్లీషు మందులు మంచివి కావు గోదావట్లో పారెయ్యమని నాన్న సలహా యిచ్చారు. నేను వినయ విధేయతలు గల బిడ్డని కాబట్టి తల్లిదండ్రుల ఆజ్ఞని అక్షరాలా అమలు జరిపాను.

ఇక మా వ్యవహారాన్ని పట్టటం మహాకష్టంగా వుంది. నాన్నగారి పేరు చెపితే హడలిపోయే మా డవాలా బంట్రోతు ఒక మహా మంత్రియిపోయాడు. తన డవాలా బిళ్ళ మెరుపుకు మురిసిపోతూ, మధ్య మధ్య మీసం మెలేసుకుంటూ, ఆ డాక్టర్లలా తిప్పుకుంటూ వాడూ సలహా చెప్పటమే!

'గాలి బాబుగారూ!" అన్నాడు. బహుశా ఏకర్ఫిణీస్త్రీయో గోదావట్లో పడి చచ్చి. దయ్యమై పట్టుకుంటున్నాడు. "దాని కనుపుమాడ! దాని జీవుడుక! అది పట్టుకు తిరుగుతుంది. కాకపోతే బుల్లెమ్మగారు ఏమిటన్నా అమ్మగారూ అంటుండీ అంతన్నంతంటా నికి!...జుట్టు మెలేసి, రెండు గుద్దులు గుద్దితే. దెబ్బకి దెయ్యం వదిలిపోద్ది బాబూ! లేకపోతే భూతవైద్యుణ్ణి పిలుద్దాం!" అదీ వాడి సలహా.

నాన్నగారు అంతపని చేసేవారేమో కాని, మాకళ్ళాసి అందుకొప్పుకోలేదు. గాలీ కాదు, ధూళీ కాదు పొమ్మన్నాడు. జలదేవతట! జలదేవతలకి అలా లెక్క తట! అందుకని మేకపోతుని ఏటవేసి జాతర చేయించమన్నాడు.

ఈ గందరగోళంతో ఆ పగలల్లా గడిచిపోయింది.

అమ్మకు మనోవ్యధ! నాన్నగారికి మనోవ్యథ! - ఇద్దరూ ఒకర్నొకరు శత్రువుల్లా చూసుకుంటున్నారు. బహుశా నాన్నగారు సంగ్రహించుకొచ్చిన ఈ విగ్రహాలవల్లనే ఈ అనర్థం వచ్చిందేమో నన్న అనుమానం కూడా అమ్మకు లేకపోలేదు.

ఉండి ఉండి ఏమాలోచన వచ్చిందో రాత్రి భోజనాలయ్యాక గబగబా అమ్మ నా దగ్గరికి పరుగెత్తుకు వచ్చింది. వచ్చి, నా ముఖంలోకి చూసింది. నాలో పురివిప్పిన నూతనోత్సాహం, వెల్లివిరిసిన నూత్నయౌవన తరంగాలు కొట్టవచ్చినట్టు ఆమెకు కనబడా యనుకుంటాను.—మాట్లాడకుండా వెళ్ళిపోయింది. ఆమెకే అనుమానం వచ్చిందో!

మళ్ళీ నా దగ్గరకొచ్చి, నా పక్కలో కూర్చుని. చాలా లాలనగా మాట్లాడింది. అమ్మ అంతలా నన్నెప్పుడూ బుజ్జగించలేదు. నా పెళ్ళి మాటలు కూడా ఎత్తింది. నాకు గాని పెళ్ళిమీద ధ్యాస పోయిందేమో! అదే నా మనోవ్యథేమో!

నేను సిగ్గుపడ్డాను. 'ఛ, ఛ! అలాంటిదేమీ లేదన్నాను. 'కాదమ్మా!— ఇందులో తప్పేమీ లేదు. ఎవరైనా పెళ్ళి చేసుకోక సన్యాసిస్తారా ఏమిటి?' అంది.

ఓహో! అమ్మ క్షణంలో ఎంతెలా మారిపోయింది! పైగా, నా పెళ్ళి తన కళ్ళారా చూడాలని వున్నదంది. నాన్నగారూ తమూ (ఒక్కరోజులో) పెద్దవాళ్ళయిపోయారట! ఏమో ఇప్పుడేది ఎలా అవుతుందో చెప్పలేనంది. అందుకే నేనొక పండంటి కుర్రాణ్ణి ఎత్తుకోగా చూడాలని వుందంది.

అమ్మ మాటలు మరీ విడ్డూరంగా వున్నాయి. అమ్మనోటంట అలాంటి మాటలు వస్తాయని నేనెన్నడూ అనుకోలేదు. నేను మగపిల్లాడి ననుకుంటూ వన్న అమ్మ, పెళ్ళి




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్శనముగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

